అమరావతి ప్రభువు

# వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు

---

**పొత్తూరి వెంకటేశ్వరరావు**

ఎమెస్కో

# అధ్యాయ క్రమం


| | | |
|---|---|---|
| | కీర్తించటం కాదు, ఇది విశ్లేషణం | 7 |
| | ఎందుకంటే... | 11 |
| | ముఖచిత్రం | 17 |
| 1. | మానధనులు, వీరచరితులు | 19 |
| 2. | మూలపురుషులు | 24 |
| 3. | భిన్న కథనాల మసక | 39 |
| 4. | వేంకటాద్రినాయడు శకం | 44 |
| 5. | రంగులు మారిన దేశ రాజకీయ దృశ్యం | 53 |
| 6. | మా మంచి మారాజు | 65 |
| 7. | వ్యవస్థ మారింది, పాలన వేరైంది | 69 |
| 8. | భూమి శిస్తు విధానం | 74 |
| 9. | భయం లేదు, నాయడున్నాడు | 81 |
| 10. | దైవభక్తుడు, ధర్మపురుషుడు | 88 |
| 11. | అష్ట'దుర్గము'లు, బహు పట్టణాలు | 94 |
| 12. | అమరావతి పూర్వవైభవం | 98 |
| 13. | ఎక్కడిది ఇంత సంపద? | 108 |
| 14. | కవి పండిత బాంధవుడు | 116 |
| 15. | ఆంగ్లేయులు చేసిన మేళ్లు, నాయడి మసూచికి వైద్యం | 124 |
| 16. | రాజకీయ గ్రహణం | 129 |
| 17. | అశాంతి, అభద్రత | 138 |

| | | |
|---|---|---|
| 18. | అటునుంచి నరుక్కురా... | 143 |
| 19. | పిండారీల అమానుష కృత్యాలు ఆంధ్ర దేశంలో 'మార్షల్ లా' | 148 |
| 20. | పాలన ప్రస్థానంలో ఎదురుదెబ్బలు అమరావతిలో కృష్ణ పక్షం | 155 |
| 21. | ఇద్దరు దత్తపుత్రులు, ఇంటిలోని పోరు | 160 |
| 22. | జమీందారీని మింగిన కోర్టు ఖర్చులు | 169 |
| 23. | నిండు పున్నమి వెన్నెలలో నవ్య నగరం అమరావతి | 201 |
| | ఉపయుక్త గ్రంథ, పత్ర సూచి | 207 |
| | వ్యావహారిక పదావళి | 210 |

# కీర్తించటం కాదు, ఇది విశ్లేషణం

**చ**రిత్ర పునర్నిర్మాణానికి జీవితచరిత్రలెంతగానో తోడ్పడతాయి. గతకాలపు ఘనతలను ఒక చారిత్రక వ్యక్తి జీవిత గమనం ద్వారా గ్రహించి కొత్త తరానికి అందచేయటం వీటి ప్రధాన ధ్యేయం. కేవలం సమాచార సంపన్నతతో కూడినవే గాకుండా ఇప్పటి సమాజానికి స్ఫూర్తిదాయకంగానూ వుంటాయి. స్వీయ జీవిత చరిత్రల సందర్భం వేరు. అవి ఆయా వ్యక్తిమాత్రుల దృక్కోణం నుండి వివరించిన వారి జీవిత సందర్భాలు. వాటిలో వ్యక్తిగత పక్షపాతానికి (Personal bias) అవకాశమెక్కువ. వాటి దృష్టి, దృక్కోణాలు వేర్వేరుగా వుంటాయి. జీవిత చరిత్రలు కొన్ని సందర్భాలల్లో వాస్తవికత, సమతూకపు స్థాయిని దాటి, మహాత్ముల జీవిత చరిత్రల (Hagiography) స్థాయిని సంతరించుకొంటాయి. దీంతో చరిత్ర వక్రీకరించబడుతుంది. నిజానిజాలు బయల్పడవు.

జీవిత చరిత్రకారుల దృష్టి వేరు. చరిత్రలో ఫలానా వ్యక్తి – పాలకుడు, లేదా సాహిత్యకారుడు, రాజకీయ కార్యశీలి– ఎవరైనా కావచ్చు, తమకు ఆదర్శప్రాయుడు అవడానికి స్వీయ కారణాలుండవచ్చు. లేదా ఆ రచనకు సేకరించిన సమాచారమూ దీనికి దోహదం చేయవచ్చు. ఇక్కడే జీవిత చరిత్రకారులు జాగరూకులై వుండాలి. కారణం, జీవిత చరిత్ర రచనలకొక ప్రత్యేక పద్ధతి రూపుదిద్దుకోకపోవడమే! కాకుంటే, చరిత్ర రచనకున్నట్టుగా నికార్సయిన, నిర్దుష్ట ఆధారాలుండాలి. పక్షపాత దృష్టి, తమ కథానాయకులపై జీవితచరిత్రకారులు, తొలగించుకోలేకపోయినా, వారి రచన వ్యక్తిగత యిష్టాయిష్టాలకు వీలున్నంతలో అతీతంగా వుండాలి, ప్రత్యేకించి ఆ కథనాలు గతానికి చెందినవి కాబట్టి! ఈ సందర్భంలో, చరిత్రరచనా శాస్త్రానికి ప్రామాణికంగా పరిగణించే గ్రంథం 'What is History' రాసిన E.H.Carr ఏమంటున్నాడంటే, చరిత్రకారుడు చేయాల్సింది 'గతాన్ని కీర్తించడమో, నిందించడమో కాదు, గతాన్ని విశ్లేషించాలి.'